
బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12 ఎన్‌బీటీ నగర్‌లో గణనాథుడిని దర్శించుకున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


హిమాయత్ నగర్‌లో పూజలు నిర్వహించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మూల రవిగౌడ్ తదితరులు


గాంధీపుర బస్తీలో అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


ఎర్రగడ్డ భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ గణేశుడి వద్ద పూజలు చేసిన తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్‌రెడ్డి, రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తదితరులు

గణనాథులకు నీరాజనాలు

బంజారాహిల్స్/ఎర్రగడ్డ/యూసుఫ్‌గూడ/బేగంపేట/బోరబండ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బొజ్జ గణపయ్య మండపాలు ఆదివారం భక్తులతో సందడిగా మారాయి. కొన్నిచోట్ల అన్నదానాలు.. మరి కొన్నిచోట్ల నిమజ్జన శోభాయాత్రలతో ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12 ఎన్‌బీటీ నగర్‌లోని వినాయక మండపాలను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సందర్శించి పూజలు నిర్వహించారు. ఫిలింనగర్‌లో అన్నదానం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ హాజరయ్యారు.


బేగంపేటలో పూజలు చేసిన కార్పొరేటర్ టి.మహేశ్వరి దంపతులు


సనత్‌నగర్ జెక్ కాలనీలో పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి దంపతులు


లక్ష్మీనరసింహనగర్‌లో గణనాథుడి వద్ద జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మిని సన్మానిస్తున్న నిర్వాహకులు


ఇందిరానగర్‌లో భారీ గణనాథుడి వద్ద పూజలు నిర్వహించిన జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్


యూసుఫ్‌గూడలో వినాయకుడిని దర్శించుకున్న సమైక్యాంధ్ర సమితి అధ్యక్షుడు కుమార్ చౌదరి యాదవ్


కృష్ణానగర్‌లో అన్నదానం ప్రారంభించిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాతృమూర్తి మాగంటి మహానంద కుమారి, మాగంటి వజ్రనాథ్ తదితరులు


వెంకటగిరిలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్, లక్ష్మీరెడ్డి తదితరులు


వెంకటగిరిలో పూజలు చేసిన భక్తులు


ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌లో పూజలు నిర్వహించిన ఆలయ ఈవో గుమ్మడిదల సుధాకర్, నాయకులు గంటా మల్లేష్, చంద్రశేఖర్, గంటా శ్రీనివాస్


సనత్‌నగర్‌లో జరిగిన పూజల్లో బీజేపీ నేత వెల్లాల రామ్మోహన్ తదితరులు


ఎన్‌బీటీనగర్‌లో ఏసీపీ సామల వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుడు కందడి అనిల్‌కుమార్


అమీర్‌పేటలో పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ నా మన శేషుకుమారి తదితరులు


బోరబండ రాజ్ నగర్‌లో కింగ్స్ యూత్ అసోసియేషన్ గణపతి వద్ద పూజలు చేసిన ఎస్ఆర్‌నగర్ ఏసీపీ రాఘవేంద్రరావు, బోరబండ ఇన్‌స్పెక్టర్ ఎం.సురేందర్ గౌడ్, డీఐ సైదులు, కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు కాసుల మహేష్‌గౌడ్


జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనంలో నృత్యాలు చేస్తున్న యువత


ఎస్ఆర్ నగర్‌లోని శ్రీ వైకుంఠ నివాస్ అపార్ట్‌మెంట్‌లో పూజలు చేసిన రాఘవ దంపతులు


ప్రకాశ్‌నగర్‌లో పూజలు చేసిన ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, ఎస్సై శ్రీధర్


బోరబండ ఎస్ఆర్ఆర్ పురం కాలనీ సైట్-1 ఉత్సవ కమిటీ గణనాథుడిని సందర్శించిన మహిళా కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా

రోజూ అన్నదానం, ప్రసాదాల పంపిణీ

ఖైరతాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణపతి వద్ద ప్రతి రోజూ వందలాది మందికి అల్పాహారంతోపాటు మధ్యాహ్నం, రాత్రి భోజనాలు ఏర్పాటు చేశారు అడ్‌హాక్ కమిటీ ప్రతినిధులు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో స్థానిక శాఖ మైదానంలో గణపతి వద్ద భక్తుల భద్రత కోసం కృషి చేస్తున్న పోలీసులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో పాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు ప్రతి రోజూ ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. ఇక్కడ సేవలందిస్తున్న అడ్‌హాక్ కమిటీ సభ్యులు రాంరెడ్డి, అశోక్, చందు, మహేందర్‌బాబు., మహేష్ యాదవ్, పృథ్వీరాజ్, రామ్మోహన్‌రావు తదితరులను ఎమ్మెల్యే అభినందించారు.


అల్పాహారం చేస్తున్న పోలీసులను పలకరిస్తున్న ఎమ్మెల్యే దానం

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

● **మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**

బంజారాహిల్స్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మోదీ మన్ కీ బాత్‌ను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఫిలింనగర్‌లో ఆయన వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి సందేశం దేశ ప్రజలకు ప్రేరణను కలిగించిందని, మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతోందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సారంగుల అమర్‌నాథ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు భీమయ్య, నాయకుడు మల్లేష్, ఆనంద్ సాగర్, నర్సింహ పాల్గొన్నారు.

క్రిస్టియన్ల సమస్యలు పరిష్కరిస్తా

● **మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్**

బోరబండ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. బోరబండ బస్టాప్ వద్ద ఉన్న ప్రే పవర్ చర్చిని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లోని చర్చిల పాస్టర్లు, క్రిస్టియన్లు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారం అయ్యేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ శ్యామ్ అబ్రహం, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు మోసిన్ ఖురేషి, మాజీ కార్పొరేటర్ కల్పన యాదవ్, కాంగ్రెస్ పార్టీ బోరబండ డివిజన్ అధ్యక్షుడు బి.అశోక్, ఎర్ర కృష్ణ, వీరరాఘవ చౌదరి, లయన్ రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులు 12 మందికి జైలు శిక్ష

● **205 మందికి జరిమానా**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిలో 12 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈనెల 25 నుంచి 30 వరకు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 319 కేసులు నమోదు కాగా, 217 కేసులను కోర్టు విచారించింది. 205 మందికి జరిమానా, 12 మందికి నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 16 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో అత్యధికంగా మియాపూర్‌లో 41, షాద్‌నగర్‌లో 38, రాజేంద్రనగర్, శంషాబాద్‌లో 32 కేసులు నమోదయ్యాయి. మిగతా పోలీస్‌స్టేషన్ల పరిధిలో తక్కువ సంఖ్యలో కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. తనిఖీల్లో పట్టుబడితే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు

పంజాగుట్ట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని సెప్టెంబరు 1న అన్ని ప్రభుత్వ విభాగాల కార్యాలయం ఆవరణలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలని వేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం సైఫాబాద్‌లోని సామ్రాట్ అశోక్ కాంప్లెక్స్‌లో ఐక్యవేదిక రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఇందులో పలు తీర్మానాలు చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని వేదిక ప్రతినిధులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాబురావు, జి.తులసిదాస్, చైతన్య, టి.సత్యనారాయణ, కొమ్ము రమేష్, వీరునాయక్, తిరుపతిరావు, నర్సింహ, యాదగిరి,ఆశీర్వాదం, లింగస్వామి, తొంట కృష్ణ, దానయ్య, చాగంటి ప్రభాకర్, వి.వెంకటేశ్వర్లు, వేముల శేఖర్, చిట్యాల రాజు, సందీప్ పాల్గొన్నారు.


యువతకు బాసటగా నవ భారత నిర్మాణ సమితి


అభివాదం చేస్తున్న నవ భారత నిర్మాణ సమితి ప్రతినిధులు

పంజాగుట్ట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వివక్ష, అణిచివేతకు యువత గురికాకుండా బాసటగా నిలవాలనేది తమ సంస్థ లక్ష్యమని నవ భారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేష్ బాలస్వామి, వ్యవస్థాపక సభ్యులు పగడాల మహేష్ అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమితి ఆధ్వర్యంలో 'యువత పాత్ర - సమాజ చైతన్యం'పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని, రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సామాజికంగానూ, రాజకీయంగానూ, ఆర్థికంగానూ నిలబడే యువతకు తమ సమితి అండగా ఉంటుందన్నారు. దేశంలో రాజకీయ పార్టీలు ప్రజలను ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నాయని, వారి అవసరాలను తీర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తూ అందరికి సమానమైన అవకాశాలు, హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో పెద్ద ఎత్తున యువతను భాగస్వామ్యం చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు. సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువత ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా ముందుకు సాగాలన్నారు. సమావేశంలో సమితి నాయకులు రఫీ, విష్ణు, విజయ ఆనంద, వినోద్, రాజేష్, అజయ్, నవీన్, మహేష్, కృష్ణ పాల్గొన్నారు.

అమెరికాలో ఉన్నత విద్యకు అవకాశాలు మెండు

పంజాగుట్ట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): అమెరికాలో ఉన్నత విద్యనకు అవకాశాలు మెండుగా ఉన్నాయని మిల్వాకి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ విభాగం సీనియర్ డైరెక్టర్ సమంత కామెర్స్ అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ పీటర్, ఇండియా ప్రతినిధి యశ్వంత్ వర్మతో కలిసి ఆమె మాట్లాడారు. అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేయాలనుకున్న విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయం పలు రకాల కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు తమ యూనివర్సిటీ వెబ్ సైట్ లో పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు విశ్వవిద్యాలయం నేరుగా ఉపకారవేతనాలు అందిస్తుందని చెప్పారు. కోర్సు గడువు ముగిసిన తర్వాత కూడా మూడేళ్ల పాటు అమెరికాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నివసించవచ్చని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న సమంత కామెర్స్


సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి

పీవీటీజీ తెగల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

పంజాగుట్ట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రిమిటివ్ వనరేబుల్ ట్రైబల్ గ్రూపు(అత్యంత వెనుకబడిన కోలం, తోటి, చెంచు, కొండరెడ్డి కులాలు) ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రిమిటివ్ వనరేబుల్ ట్రైబల్ గ్రూపు(ఎస్టీ)ల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. తమ తెగల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్టీలను ఏ,బీ,సీ,డీ గ్రూపులుగా వర్గీకరించాలని వేదిక అధ్యక్షుడు కుడిమెత తిరుపతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేదిక ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తమ జనాభా అధికంగా ఉన్నా, తాము అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. తమ గ్రామాలు, గూడెంలలో కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. సమావేశంలో వేదిక నాయకులు ఆత్రం భీమ్‌రావు, ఆత్రం ముకుందరావు, గోవింద్, రమేష్, ఎం.బాబురావు, ఎం.జైరామ్, భాస్కర్, వసంత్, తదితరులు పాల్గొన్నారు.


తానిపర్తి చికితరావును సన్మానిస్తున్న రాజు, అరవింద్ కుమార్, మల్లారెడ్డి

ప్రతిభ గల క్రీడాకారులకు ప్రోత్సాహం

పంజాగుట్ట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రతిభ గల క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహిస్తామని తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రాజు, అరవింద్ కుమార్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. ఇటీవల కెనడాలో జరిగిన అంతర్జాతీయ విలువిద్య పోటీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన తానిపర్తి చికితరావు బంగారు పతకం సాధించారు. ఈమెను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు ఆదివారం సన్మానించారు. చికితరావు మాట్లాడుతూ అమ్మానాన్నల సహకారంతోనే అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లగలిగినట్లు తెలిపారు. అమ్మ శ్రీలత, నాన్న శ్రీనివాసరావు నిత్యం తన శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించారని, తాను ఈ స్థాయికి ఎదిగేందుకు ఎంతగానో శ్రమించారని తెలిపారు. 2021లో మహారాష్ట్ర అమరావతిలో జరిగిన మొట్టమొదటి జాతీయస్థాయి పోటీలో కాంస్య పతాకాన్ని గెలుచుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. డిసెంబరు 10 నుంచి 20వ తేదీ వరకు నగరంలో సీనియర్ మహిళ ఆర్చరీ పోటీలను అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు టి.రాజు తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం జిల్లా, రాష్ట్ర మినీ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి జాతీయ పోటీలకు పంపిస్తామని తెలిపారు.


శతాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

● **పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు**

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించాలని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఈ మేరకు ఆదివారం కేపీహెచ్‌బీ రావూస్ ఈఎన్‌టీ హాస్పిటల్ ఆడిటోరియంలో ప్రీ మీట్ నిర్వహించారు. ఒంగోలు పీవీఆర్ స్కూల్‌లో చదివిన వారు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిల్లో ఉండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం 1925-2025లో పదో తరగతి పూర్తి చేసుకున్న సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు సమావేశమై శతాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉత్సవాల నిర్వహణ కమిటీలను ప్రకటించారు. ప్రీ మీట్ కన్వీనర్‌గా వీరప్రతాప్, కో-కన్వీనర్‌గా బేతంశెట్టి హరిబాబు వ్యవహరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీజీపీ నందూరి సాంబశివరావు, రిటైర్డ్ డీఐజీ తోట వెంకటరావు, సినీ రచయిత మరుధూరి రాజా, డా.రావు, జర్నలిస్ట్ శివాజీ, ఆదిపూడి గాయత్రీ ప్రసాద్, రఘురాం, డా.పేర్ల తుని, నారా చాణక్య, శ్రీవల్లి, రాజ్యలక్ష్మి, సీతాపద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



బాణుక నర్మద కార్యాలయంలో ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

ప్రజలకు మరింత చేరువైన మోదీ: బాణుక నర్మద

సికింద్రాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లిలోని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బాణుక నర్మద కార్యాలయంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా బాణుక నర్మద మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా నరేంద్ర మోదీ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. భారతదేశ చరిత్రలో మరెవ్వరూ చేయని విధంగా ఈ తరహాలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత మోదీకే దక్కుతుందని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రస్తుతం భారతదేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోందని, ప్రపంచంలో నంబర్ మొదటిస్థానానికి వచ్చే రోజు దగ్గరలోనే ఉందని జోస్యం చెప్పారు. కాగా నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతున్నామని, స్థానిక మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తమకు పూర్తి సహకారం అందిస్తున్నారని ఆమె చెప్పారు.



రాజ్‌కుమార్ గౌడ్ సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాజ్‌కుమార్ గౌడ్ మృతి బాధాకరం : ఎమ్మెల్యే

మారేడుపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించే మూల రాజ్‌కుమార్ గౌడ్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. ఆదివారం వెస్ట్ మారేడుపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకుడు మూల రాజ్‌కుమార్ గౌడ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలే కాకుండా వివిధ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రులు హాజరై రాజ్‌కుమార్ గౌడ్ చిత్రపటం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు.

ముగిసిన మహాలింగార్చన ఉత్సవాలు



శ్రీపార్థివ మహాలింగాలకు ప్రత్యేక హారతి ఇస్తున్న కాశీవాసులు నిర్మల రామనాథ శర్మ

మారేడుపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : మారేడుపల్లి నెహ్రూనగర్ కాలనీలో శ్రీపార్థివ మహాలింగార్చన 51వ వార్షికోత్సవ సమాప్తి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. జూలై 29న ప్రారంభమై ఆగస్టు 31 వరకు నిర్వహించారు. ప్రతిరోజు పుట్టమట్టితో 365 లింగాలను తయారుచేసి ప్రతం పీటపై పార్థివ మహా లింగాలను పేర్చి 34 రోజులపాటు పూజలు నిర్వహించారు. 12 వేల 410 లింగాలను సెప్టెంబరు 7వ తేదీన విజయవాడ కృష్ణానదిలో నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కాశీవాసులు నిర్వాహకులు నిర్మల రామనాథ శర్మ పేర్కొన్నారు.



నూతనంగా నియమితులైన శ్రీగణేశ్ ఉత్సవ సమితి సభ్యులు

శ్రీగణేశ్ ఉత్సవ కమిటీ నియామకం

బౌద్ధనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని నామాలగుండు శ్రీగణేశ్ ఉత్సవసమితి నూతన కమిటీ ఏర్పాటైంది. ఆదివారం నామాలగుండులో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉత్సవ సమితి అధ్యక్షుడిగా కె.అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కామేశ్వరరావు, కమిటీ సభ్యులుగా కె.సత్యం ముదిరాజ్, డి.మధుసూదన్‌రెడ్డి, సి.వెంకటేశ్, బండి వెంకట్, హన్మంతరావు, గోవింద్‌రెడ్డి, డి.లక్ష్మీనారాయణ, పి.విజయకుమార్, కె.పద్మారావులు నియమితులయ్యారు. గత 30 సంవత్సరాలుగా శ్రీగణేశ్ ఉత్సవ సమితి పలు సేవా కార్యక్రమాలు చేపడుతుందని సభ్యులు తెలిపారు. నిమజ్జనం రోజున స్వాగత వేదికలు ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తామని తెలిపారు.



శతాబ్ది ఉత్సవాల పోస్టరును ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

● **పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు**

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించాలని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఈ మేరకు ఆదివారం కేపీహెచ్‌బీ రావూస్ ఈఎన్‌టీ హాస్పిటల్ ఆడిటోరియంలో ప్రీ మీట్ నిర్వహించారు. ఒంగోలు పీవీఆర్ స్కూల్‌లో చదివిన వారు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిల్లో ఉండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం 1925-2025లో పదో తరగతి పూర్తి చేసుకున్న సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు సమావేశమై శతాబ్ది ఉత్సవాల పోస్టరును ఆవిష్కరించారు. ఉత్సవాల నిర్వహణ కమిటీలను ప్రకటించారు. ప్రీ మీట్ కన్వీనర్‌గా వీరప్రతాప్, కోకన్వీనర్‌గా బేతంశెట్టి హరిబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీజీపీ నండూరి సాంబశివరావు, రిటైర్డ్ డీఐజీ తోట వెంకటరావు, సినీ రచయిత మరుధూరి రాజా, డా.రావు, జర్నలిస్ట్ శివాజీ, ఆదిపూడి గాయత్రీ ప్రసాద్, రఘురాం, డా.పేర్ల తుని, నారా చాణక్య, శ్రీవల్లి, రాజ్యలక్ష్మి, సీతాపద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రాంనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వడ్డెరుల సంక్షేమానికి వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి ఐలమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరులను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు పిట్ల మల్లేష్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం వార్షిక సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పనులలో వడ్డెర కాంట్రాక్టర్లకు 25 శాతం కేటాయించాలని తదితర డిమాండ్లను నేరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు వేముల శ్రీనివాస్, శివరాత్రి మల్లేష్, బోదాసు నర్సింహ, దేవదాసు వెంకటేష్, ఉమ, రాజమ్మ, పద్మ, శారద తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ 4వ వార్డులో వినాయకుడిని దర్శించుకుని పూజలు చేసిన ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేశ్



మెట్టుగూడ డివిజన్ ఆట్ నంబర్ గల్లీలోని మండపంలో పూజల్లో పాల్గొన్న ఎంపీ కిషన్‌రెడ్డి, బీజేపీ నాయకులు మేకల సారంగపాణి తదితరులు



బోయినపల్లిలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో గణనాథునికి పూజలు నిర్వహించిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు



బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్ పూజలు

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

బౌద్ధనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్ మండి, బౌద్ధనగర్ డివిజన్‌లో ఐదో రోజు గణపతి నవరాత్రోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. వినాయక మండపాలను విద్యుత్‌దీపాలతో అలకరించారు. ఆయా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. వారాసిగూడ పోచమ్మ ఆలయ వీధిలో ఏర్పాటు చేసిన మండపంలో శ్రీగణేశ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు గణపతి హోమం నిర్వహించారు. బౌద్ధనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి రాజేశ్, పాక సాయి, బచ్చు విజయ్, అశ్విన్, బీజేపీ నాయకుడు పంపర యాదగిరి తదితరులు పలు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

తిరుమలగిరిలో..

ఆదివారం బొల్లారం రిసాలబజార్‌లోని వినాయక మండపంలో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని పూజలు చేసినవారిలో మైనారిటీ అధ్యక్షుడు అయూత్ తదితరులు ఉన్నారు.



అన్నదానం

మారేడుపల్లి సుమన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం వెయ్యిమంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

- మారేడుపల్లి, ఆంధ్రజ్యోతి



గణేశునికి పూజలు

లాలాగూడలోని శేషాపహాడ్‌లో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, సునీల్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్ వంశరాజ్, చంద్రశేఖర్, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

- తార్నాక, ఆంధ్రజ్యోతి



కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆదివారం కంటోన్మెంట్‌లోని వాయునగర్, చిన్నతోకట్ట, సంజీవయ్యనగర్ వీకర్ సెక్షన్, బాపూజీనగర్, స్వరాజ్‌నగర్, సీతారాంపురం తదితర బస్తీల్లోని గణేశులను దర్శించుకుని పూజలు జరిపారు.

- సికింద్రాబాద్-ఆంధ్రజ్యోతి



అడ్డగుట్టలోని వినాయక మండపంలో పూజలో చిన్నారులు



వారాసిగూడ పోచమ్మ ఆలయం వీధిలో ఏర్పాటు చేసిన మండపంలో గణపతి హోమం నిర్వహించిన శ్రీగణేశ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు



సీతాఫల్‌మండి శ్రీనివాస్‌నగర్ మణికంఠ ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటుచేసిన మండపంలో గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న మహిళలు



బౌద్ధనగర్‌లో విఘ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు కోట శ్రీనివాస్, విఘ్నేశ్ తదితరులు



చిలకలగూడ వద్ద బీజేపీ రాష్ట్ర ఎస్పీ మోర్చా కార్యదర్శి మేకల చంద్రశేఖరరావు ఏర్పాటు చేసిన మండపంలో పూజల్లో పాల్గొన్న చిలకలగూడ సీఐ అనుదీప్

మటన్‌షాపు సిబ్బందికి రూ.4,300 టోకరా

● **విజిలెన్స్ అధికారినన్న వ్యక్తి అరెస్ట్**

బౌద్ధనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ విజిలెన్స్ అధికారిని అని చెప్పి మటన్‌షాపులో పనిచేస్తున్న వ్యక్తులను బెదిరించి డబ్బులు, కత్తులు తీసుకుని వెళ్లిన వ్యక్తిని వారాసిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారాసిగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాంనగర్ వైఎస్సార్ పార్కు వద్ద ఇబ్రహీం మటన్ షాపును నిర్వహిస్తున్నాడు. ఆగస్టు 26వ తేదీ సాయంత్రం 5:30 నిమిషాలకు హెల్మెట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో వైర్‌లెస్ సెట్‌తో మటన్‌షాపుకు వచ్చి తాను జీహెచ్ఎంసీ విజిలెన్స్ అధికారిని అని చెప్పి మీ మటన్‌షాపుపై ఫిర్యాదులు వస్తున్నాయని అందులో పనిచేస్తున్న కార్మికులను బెదిరించి రెండు కసాయి కత్తులు, రూ.4300 నగదుకు ఎత్తుకుని పరారయ్యాడు. ఈ విషయాన్ని షాపులో పనిచేస్తున్న వ్యక్తులు యజమానికి ఫోన్ చేసి తెలిపారు.

మటన్‌షాపు యజమాని ఇబ్రహీం ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని చంచల్‌గూడకు చెందిన గౌస్‌ఖాన్, అలియాస్ అఫ్తాబ్‌ఖాన్‌గా గుర్తించారు. ఇతడు వారాసిగూడ కౌసర్ మసీదు ప్రాంతంలో ఓ మటన్‌షాపులో పనిచేస్తున్నాడు. ఆదివారం వారాసిగూడ చౌరస్తాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న గౌస్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్ట్ చేసి అతడి నుంచి రెండు పెద్దక సాయి కత్తులు, వైర్‌లెస్ సెట్, మొబైల్‌ఫోన్, ద్విచక్ర వాహనం, రూ.4300 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.



ఓనం వేడుకల్లో కేరళ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న మహిళలు



బోయినపల్లి ఓనం వేడుకల్లో కేరళ నృత్యాలు చేస్తున్న చిన్నారులు

ఘనంగా ఓనం వేడుకలు

బోయినపల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : కేరళ సాంస్కృతిక సంప్రదాయాలతో ఆదివారం కేరళీయులు బోయినపల్లిలోని ఎంఎంఆర్ గార్డెన్‌లో నాయర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా కేరళ సంప్రదాయ దుస్తులను ధరించి ఈ వేడుకలకు హాజరుకావడంతో పండుగ వాతావరణం నెలకొంది. వేదికకు ఇరువైపులా పూలతో అలంకరణ చేసి, సామూహికంగా ఆడుతూ, బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. సంప్రదాయ ఆటలతో పాటు, వివిధ రకాల పోటీలు నిర్వహించారు. అలాగే పంట పొలాల్లో ఆడే ఓలా పంతు, కుట్టియం కోలుం వంటి ఆటలను ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి ప్రాంతానికి చెందిన కేరళ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌కు తాత్కాలిక మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అడ్డగుట్ట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట ఏ-సెక్షన్ బస్తీలో ఈ నీళ్లు తాగి చావమంటారా అనే వార్త 'ఆంధ్రజ్యోతి'లో రావడంతో మారేడుపల్లి అదనపు జనరల్ మేనేజర్ విద్యాసాగర్ సమస్య ఉన్న బస్తీకి చేరుకున్నారు. అదేవిధంగా బీజేవైఎం నేతలు ఉదయ్‌కుమార్, చిరంజీవిలతో పాటు పలువురు బీజేపీ నేతలు బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏజీఎం విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ బస్తీలో తాగునీటి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. బీజేవైఎం నేత ఉదయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కొత్త పైప్‌లైన్ కోసం ఎస్టిమేట్ వేయాలని జలమండలి అధికారులకు తెలిజేశామన్నారు. ఈ బస్తీలో తాత్కాలికంగా మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేసి డ్రైనేజీ మురగు చేరకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.



మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేస్తున్న జలమండలి సిబ్బంది, పరిశీలిస్తున్న బీజేవైఎం నేతలు

బెంగళూరులో కొనుగోలు.. నగరంలో విక్రయం

● **ముగ్గురు నిందితుల అరెస్ట్** ● **1.50 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం**

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బెంగళూరులో డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్న ముఠా ఆటకట్టించారు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 1.50 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నారపల్లి ప్రాంతంలో డ్రగ్స్ విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో సీఐ భరత్‌భూషణ్, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో ఆదివారం దాడిచేసి రాజమండ్రికి చెందిన స్మగ్లర్లు డానియేల్ రాజు, అభిరామ్, అభిషేక్‌ను పట్టుకున్నారు. వారి నుంచి 31 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, 3 సెల్‌ఫోన్‌లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులు తరచూ బెంగళూరు వెళ్లి నైజీరియన్స్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్, నిందితులను మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు (కూర్చున్నవారు), స్వాధీనం చేసుకున్న డ్రగ్స్, ద్విచక్ర వాహనం

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 12 మందికి జైలు శిక్ష

● **205 మందికి జరిమానా**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిలో 12 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ విషయాన్ని సైబరాబాద్ పోలీసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 319 కేసులు నమోదు కాగా.. అందులో 217 కేసులను విచారించిన కోర్టు 205 మందికి జరిమానా, 12 మందికి నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిందని వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 16 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో అత్యధికంగా మియాపూర్‌లో 41, షాద్‌నగర్‌లో 38, రాజేంద్రనగర్, శంషాబాద్‌లో 32 కేసులు నమోదయ్యాయి. మిగతా పోలీస్‌స్టేషన్ల పరిధిలో తక్కువ సంఖ్యలో కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. తనిఖీల్లో పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.



అఖిల భారత కోలి ముదిరాజ్ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

సికింద్రాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కోలి ముదిరాజ్ సంఘం రాజకీయాలకు అతీతంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పని చేస్తున్నదని అఖిల భారత కోలి (ముదిరాజ్) సంఘం నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రొట్ట భూపతి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లో జరిగిన అఖిల భారత కోలి (ముదిరాజ్) సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.హనుమంత్‌రావు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలను కోలి సమాజ్ సంఘం తీసుకుంటుందని తెలిపారు. ప్రతి ముదిరాజ్ ఒక సైనికునిగా సంఘం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటనారాయణ, కోశాధికారి అశోక్ రాందాస్, జాతీయ కార్యదర్శులు అందే బాపన్న, రావుల రాజేందర్, యాదగిరి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి సుదర్శన్, సబ్బా రాజేందర్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ జట్టు

ఫ్లాగ్ ఫుట్‌బాల్ రన్నరప్‌గా తెలంగాణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ జాతీయ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఆదివారం సికింద్రాబాద్ జింఖానా స్టేడియంలో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్‌లో కర్ణాటక 19-12తో తెలంగాణపై నెగ్గి విజేతగా నిలిచింది. అంతకుముందు జరిగిన సెమీస్‌లో తెలంగాణ 20-19తో కేరళను ఓడించింది. విజేతకు ప్రవీణ్ రెడ్డి ట్రోఫీను ప్రదానం చేశారు.



నియామకపత్రాన్ని అందజేస్తున్న జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా తదితరులు

ఖైదీల్లో పరివర్తనకే డీ-అడిక్షన్ కేంద్రాలు

● **జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా**

సైదాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నేరాలకు పాల్పడి జైలుకు వచ్చిన వారిలో పరివర్తన తీసుకురావడమే లక్ష్యంతో జైళ్లలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా అన్నారు. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న డీ-అడిక్షన్ సెంటర్ల సిబ్బందికి ఆదివారం చంచల్‌గూడ జైళ్లశాఖ సీకా కార్యాలయం హాల్‌లో నియామకపత్రాలను అందజేశారు. మత్తుకు బానిసైన ఖైదీలకు వైద్య చికిత్స, కౌన్సిలింగ్‌ల ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా నాలుగు కేంద్ర కారాగారాలలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైదీలు శిక్ష పూర్తి చేసుకుని బాహ్య ప్రపంచంలో వేళ్లే సమయానికి సత్ప్రవర్తన కలిగిన వారిగా తయారు చేసి సమాజానికి అందించే లక్ష్యం కోసం సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ మురళీ బాబు, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సైదాబాద్‌లోని జువనైల్ హోం డీ అడిక్షన్ సెంటర్, ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్, ఆశా హాస్పిటల్ బంజారా హిల్స్, ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయం, బస్తీలను సందర్శించారు.